సింగరేణి స్థలంలో వెలసిన షెటర్లు

సింగరేణి స్థలంలో యథేచ్ఛగా ఆక్రమణలు

- రాత్రికి రాత్రే వెలుస్తున్న షెటర్లు

రామగిరి, జనవరి 2: సింగరేణి ఆర్జీ–3 ఏరియా ఎస్టేట్ విభాగం అధికారుల ఉదాసీనత వైఖరి కారణంగా ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. పన్నూరు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న ఖాళీ ఉన్న స్థలంలో రాత్రికి రాత్రే రెండు పెద్ద షెట్టర్లు వెలిశాయి. మంథని –పెద్దపల్లి ప్రధాన రహదారిపై సెంటిన రీకాలనీలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇది వరకే ఉన్న దుకాణాలు రోడ్డు ఎత్తయి దుకాణాలు కిందకు కావడంతో వారు తమ వ్యాపారం నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దుకాణాలు రోడ్డుకు కంటే ఎత్తుకు నిర్మించుకునేందుకు పలువురు సంబంధిత ఎస్టేట్ అధికారులకు దరఖాస్తు చేసుకోగా, కొందరికి మాత్రమే అనుమతినిచ్చారు. అనుమతి రాని వాళ్లు ఇంకా ఆర్జీ–3 జీఎం ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా పర్మిషన్ మాత్రం ఇవ్వడం లేదు. ఇదిలా ఉంటే ఇదే రోడ్డు వెంట ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రమించి షెటర్లు వేస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడం కారణమేమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కొందరిపై ఉదాసీనంగా ఉంటూ అక్రమార్కులకు అడ్డా కల్పిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలాల ఆక్రమణలపై సింగరేణి విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు. కాగా, ఖాళీ స్థలంలో వెలిసిన షెటర్లు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశామని ఆర్జీ–3 ఎస్టేట్ అధికారి ఐలయ్య వివరణ ఇచ్చారు. ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురి గాకుండా తమ సెక్యూరిటీ సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టర్ శ్రీహర్షకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా పంచాయతీ అధికారి, డీఎల్‌పీవోలు, ఎంపీవోలు

పెద్దపల్లి, జనవరి2: స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. పంచాయతీల పని తీరుపై కలెక్టరేట్‌లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, పారిశుధ్య నిర్వహణ, డంప్ యార్డ్, విద్యుత్ సరఫరా, పంచాయతీ ఎన్నికల సన్నద్ధత అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంకల్పం పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, వేతనాల చెల్లింపులు సకాలంలో చెల్లించాలన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లల్లో స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు (ఐహెచ్‌హెచ్‌ఎల్) మంజూరు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్డీవో కలిందిని, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

భూముల సర్వే పక్కాగా ఉండాలి

జిల్లాలో భూముల సర్వే పక్కాగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సర్వేయర్లకు సూచించారు. భూముల కొలతలకు ఉపయోగించే ఆధునిక పరికరాలను సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భూముల సర్వే పటిష్టంగా నిర్వహించేందుకు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. డీజీపీఎస్, 6 రోవర్లు సర్వేయర్లకు అందించామని తెలిపారు. ఆర్డీవో బీ గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డీఐ గణపతి, తహసీల్దార్లు , సర్వేయర్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. న్యూ ఇయర్ సందర్భంగా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, దాసరి వేణుకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆధ్వర్యంలో డీఎల్పీవోలు, ఎంపీవోలు కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. రూ. 10వేల విలువైన 35 దుప్పట్లను హాస్టల్ విద్యార్థుల కోసం అందించారు.

మాజీ మంత్రి కొప్పులకు పూల మొక్క అందజేస్తున్న నాయకులు

మాజీ మంత్రి ఈశ్వర్ ను కలిసిన నాయకులు

ధర్మారం,జనవరి 2: నంది మేడారం, గోపాల్‌రావు పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్‌లోని ఆయన స్వగృహంలో గురువారం కలిశారు .నంది మేడారం సింగిల్ విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, డైరెక్టర్ భారత స్వామి, పార్టీ సీనియర్ నాయకుడు దేవి రమణ తదితరులు ఈశ్వర్‌ను కలిసి పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ కట్టడాల తొలగింపు

కట్టడాలను తొలగిస్తున్న అధికారులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలోని నీలకంఠ చెరువు శిఖంలో వెలసిన అక్రమ కట్టడాలను పంచాయతీ అధికారులు గురువారం తొలగించారు. నీలకంఠ చెరువు శిఖంలో ఉన్న అక్రమ కట్టడాలను గతంలో అధికారులు కూల్చివేశారు. అప్పటి నుంచి ఎలాంటి ఆక్రమణలు లేవు. కాగా వారం క్రితం కొందరు అంబేద్కర్ చౌక్ సమీపంలో అక్రమంగా టేలాలు వేశారు. వీటిని పంచాయతీ అధికారులు తొలగించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీవో కిరణ్ హెచ్చరించారు.

వైద్యులు సమయ పాలన పాటించాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి, జనవరి2: వైద్యులు, సిబ్బంది తప్పని సరిగా సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సూచించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం – హెల్త్ వెల్ నెస్ కేంద్రాల్లో పని చేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో గురువారం ఆమె సమావేశమయ్యారు. ఎంఎల్‌హెచ్‌పీల విధులపై దిశా నిర్దేశం చేశారు. సమయ పాలన పాటించాలని, ఓపీ శాతం పెంచాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మానిటరింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రవిసింగ్, ఆర్ రాజమౌళి, వీ వాణీశ్రీ, బీ శ్రీ రాములు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న పీఏ చంద్రశేఖర్

మంథని/ముత్తారం, జనవరి 2: మంథని నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. నియోజకవర్గానికి మొత్తం 443 చెక్కులు మంజూరయ్యాయి. ఇందులో 288 సీఎంఆర్ఎఫ్, 155 కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యారు. ఈ చెక్కులను మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వ పీఏ ఆకుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు

కంటి వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్, జనవరి 2 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారం సుల్తానాబాద్‌లోని శ్రీవాణి కళాశాలలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. జీఎల్‌టీ కో–ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ క్యాంపును ప్రారంభించారు. డాక్టర్ భాస్కర్ మాడేకర్, ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి చైర్మన్ పీడీజీ కొండ వేణుమూర్తి, పీడీజీ చిదుర సురేశ్ సహకారంతో 150 మందికి ఉచిత బీపీ, షుగర్‌తో పాటు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరాన్ని బట్టి రోగులను గుర్తించి కరీంనగర్ దవాఖానకు తరలించారు. క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, వల్స నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, గజబీంకార్ జగన్, పూసాల సాంబమూర్తి, దావల్ల నరేందర్, దీకొండ భూమేష్, తమ్మనవేని సతీష్‌కుమార్, నోముల వేణుగోపాల్, ఏనుగు నరేందర్‌రెడ్డి, నాగమల్ల ప్రశాంత్, జూపెల్లి తిరుమల్‌రావు, బండారి కమలాకర్ తదితరులున్నారు.

నేషనల్ హైవే పనులు అడ్డుకున్న రైతులు

రామగిరి, జనవరి2 : మండలంలోని ఆదివారంపేట భూముల్లో చేపట్టిన నేషనల్ హైవే పనులను గురువారం అక్కడి రైతులు అడ్డుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రెంచ్ పనులు ప్రారంభించేందుకు తహసీల్దార్ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ఆర్ఐలు మహేశ్, రవిశంకర్, పోలీసులు వెళ్లారు. తమకు నష్టపరిహారం చెల్లించేంత వరకు పనులు చేయవద్దని రైతులు డిమాండ్ చేశారు. దీంతో చేసేది ఏమీ లేక రెవెన్యూ అధికారులు, పోలీసులు వెనుదిరిగి వెళ్లారు.

ఆస్తి పన్ను వసూళ్లపై చర్యలకు ఆదేశాలు

కోల్‌సిటీ, జనవరి 2: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు చేయడంలో మరింత వేగం పెంచి వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్‌ఏసీ కమిషనర్ అరుణ శ్రీ నగర పాలక సంస్థ రెవెన్యూ సిబ్బందికి గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో పెద్ద మొత్తంలో బకాయిలు ఆస్తి పన్ను చెల్లింపు దారులపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించారు. తొలుతగా జనవరి నాటికి లక్షా 50వేల పైబడి ఉన్న ఆస్తి పన్ను బకాయిదారుల జాబితాను సిద్ధం చేశారు. వీరిలో ఇందిరానగర్‌కు చెందిన మల్లేశ్ రూ.3,39,174, మార్కండేయ కాలనీకి చెందిన డి.విజయలక్ష్మి రూ.3,08,722లు, అడ్డగుంటపల్లికి చెందిన రాధాస్వామి రూ.2,54,892, కళ్యాణ్‌నగర్‌లో నిమ్మ మణెమ్మకు రూ.1,89,336, మార్కెట్ ఏరియా మహ్మద్ ఖాజా అమీనొద్దీన్ రూ.1,70,624, కృష్ణానగర్‌కు చెందిన వాల విద్యాసాగర్ రావు, వాల అనిత రూ.1,57,532, కళ్యాణ్‌నగర్‌కు చెందిన వేరుకొండ రాజుసాబ్ గౌడ్ రూ. 1,53,880 పెనాల్టీతో సహా ఆస్తి పన్ను వెంటనే చెల్లించని పక్షంలో బకాయిదారులపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ : అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోల్‌సిటీ, జనవరి 2: రామగుండం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ కోరారు. నగరంలోని 6వ డివిజన్ సప్తగిరి కాలనీ, ఐబీ కాలనీలో సీసీ రోడ్లు, కల్వర్టు, వరద కాలువల నిర్మాణాలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్‌ఏసీ కమిషనర్ జేఅరుణశ్రీతో కలిసి ఎమ్మెల్యే గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సుమారు రూ.40వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండంలో పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, రాజ్‌కుమార్, నగర పాలక ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, డీఈ హనుమంత్ నాయక్, ఏఈలు చంద్రమౌళి, మీర్ తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 2 : ఆర్జీ–2 ఏరియాలోని ఓసీపీ–3 ప్రాజెక్టులో ఉద్యోగ విరమణ పొందిన పైడిపల్లి ప్రభాకర్ గౌడ్, వనం సుధాకర్‌లను మ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సన్మానించారు. ఆనంతరం 18వ డివిజన్ అల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవతలను సందర్శించి పూజలు చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 2. 50లక్షలు గ్రామ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఆర్జీ–2 జీఎం వెంకటయ్య, ప్రాజెక్టు అధికారి మధుసూధన్, నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, రవీందర్, కర్క శ్రీనివాస్ రెడ్డి, కిషన్‌నాయక్, మారెల్లి రాజి రెడ్డి, గుండేటి రాజేశ్ పాల్గొన్నారు.

గోదావరిఖని, జనవరి 2: ఆర్జీ–1 ఆధ్వర్యంలో తిలక్‌నగర్ డౌన్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎంఎస్ఎంఈ నిర్వహణలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ తరగతులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద పార్కుకోసం ఏర్పాటు చేసిన స్థలంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఇక్కడ ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు ఆంజనేయప్రసాద్, వరప్రసాద్, హన్మంతరావు, కర్ణ, వసంత్‌కుమార్, ముస్తాఫ, పెద్దెల్లి ప్రకాశ్, లింగస్వామి, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, జనవరి2: పెద్దపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పెద్దపల్లి ఏడీఈ ఎం సత్యనారాయణ గురువారం ఒక ప్రకటలో తెలిపారు. పట్టణంలోని తిలక్ నగర్, జండా రస్తా, సాగర్ రోడ్, అమర్ నగర్, క్రిస్టియన్ కాలనీ, ప్రగతి నగర్, కొంతం వాడ, మసీద్ ఏరియా, చింతల్ వాడ, నిట్టూర్ రోడ్‌లో శుక్రవారం ఉదయం 8 –10 గంటల వరకువిద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

మంథని, జనవరి 2: నిరుద్యోగ యువత, విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రీడర్స్, సిబ్బందితో ఆయన మాట్లాడారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో గ్రంథాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్‌ను గ్రంథాలయ సిబ్బంది సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ గీత ప్రచార సమితి కార్యదర్శి మేడగుని రాజమౌళి గౌడ్ భవద్గీత పుస్తకాన్ని అందించారు.

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 2: పవర్‌హౌజ్‌కాలనీలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తనిఖీ చేశారు. పాఠకులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ గ్రంథాలయ సిబ్బంది గఫార్, లైబ్రేరియన్ ఎం భారతి, పాఠకులు ఉన్నారు.

ట్రాక్టర్ ఏర్పాటుపై హర్షం

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 2: రామగుండంలోని 20వ డివిజన్‌లో చెత్త సేకరణకు కొత్తగా మున్సిపల్ ట్రాక్టర్ ఏర్పాటుపై కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ట్రాక్టర్‌కు లేబర్‌ను కూడా ఏర్పాటు చేసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, VANKDOTH SHANTHI, D/o. VANKDOTH KISHAN, R/o. H.No. 4-197, LAXMITHANDA (vi), Mandal & Dist: SURYAPET, T.S-508376. Hereby state that i have chnaged my name as LUNAVATH SHANTHI W/o. LUNAVATH HEMSINGH. For all purposes.
TTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

దళిత హెచ్ఎంపై దాడి హేయమైన చర్య

మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

పెద్దపల్లి టౌన్, జనవరి 2: తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపైన దాడి హేయమైన చర్య అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో నిర్వహించి రౌండ్ టేబుల్ సమావేశంలో అశోక్ మాట్లాడారు. కులం, మతం, భక్తి ముసుగులో మత్మోనాద శక్తులు దాడులకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు, దాడులను సామాజిక, ప్రజాసంఘాలు, ప్రజా తంత్ర వాదులు ఖండించడంతోపాటు ప్రతిఘటించాలని కోరారు. విద్యా బుద్ధులు బోధించే గురువులను పూజించాల్సింది పోయి తుక్కుగూడలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాడు రాములుపై దాడిచేసి అవమానించి, విద్యార్థి కాళ్లు మొక్కించడం క్షమించరాని నేరమన్నారు. దాడిచేసిన ప్రతి ఒక్కరిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని మండిపడ్డారు. రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తర్వాత మత్మోనాద దాడు లు పెరిగిపోయాయని ఆవేదన చెందారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా రాష్ట్రం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మాస్ రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం, బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నరేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లేల ప్రశాంత్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావన్, మహిళా సంఘం అధ్యక్షురాలు అరికిల్ల రామలక్ష్మి, సీఐటీయూ సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, బీఎస్పీ నాయకులు సాతూరి అనిల్, నాయకులు వేల్పుల సురేందర్, బొంకూరి ప్రవీణ్‌కుమార్, సూరజ్, దుర్గయ్య, శారద, ప్రశాంత్, నంబయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్యారమ్స్ పోటీలను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 2: క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలిగిస్తాయని గోదావరిఖని అదనపు జిల్లా జడ్జి డాక్టర్ టీ శ్రీనివాసరావు అన్నారు. రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలకు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. నిత్యం కేసులతో బిజీగా గడిపే న్యాయవాదులు వ్యాయామం, క్రీడలను ఎంచుకోవాలన్నారు. అనంతరం క్యారమ్స్ పోటీలను ప్రారంభించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి దూడపాక లింగస్వామి, ఉపాధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జిలు వెంకట సచిన్‌రెడ్డి, వెంకటేశ్ దుర్వ, కుమారి స్వారిక, అసోసియేషన్ ప్రతినిధులు ఇరుగురాల సంతోష్, భానుకృష్ణ, వరలక్ష్మి, తదితరులు ఉన్నారు. అనంతరం ఇటీవల ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన భాగవతుల శంతన్‌కుమార్, కొండు సౌజన్య, మంథని మేజిస్ట్రేట్‌గా నియమితులైన బార్ అసోసియేషన్ సభ్యురాలు బాస అనురాధలను న్యాయమూర్తులు, అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. న్యూఇయర్ కేక్‌కట్ చేశారు.

ఉద్యాన ఉత్సవ్‌కు జిల్లా రైతులు

ఉద్యాన ఉత్సవ్‌కు తరలివెళ్తున్న రైతులు

రామగిరి, జనవరి 2ః సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఫ్లవర్ అండ్ హార్టికల్చరల్ ఫెస్టివల్ (ఉద్యాన ఉత్సవ్)కు పెద్దపల్లి జిల్లా నుంచి వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులు గురువారం బయలుదేరి వెళ్లారు. ఈమేరకు ఉద్యాన విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా రైతులతో వివిధ పంటల గురించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, పత్తి, మక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలు పండించాలని సూచించారు. కొన్ని గ్రామాలను ఎంచుకొని ఆ గ్రామంలో కూరగాయలు పండించేలా మన ఊరు–మన కూరగాయలు కార్యక్రమం చేపట్టాలని రైతులకు సూచించారు. పండిన కూరగాయలు ఆ గ్రామ జనాభాకు సరిపడిన తర్వాత వేరే గ్రామాలకు, పట్టణాలకు తీసుకవెళ్లి అమ్ముకోవాలని సూచించారు. రానునన్నారు నెలల కాలంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని సూచించారు. అనంతరం రైతులు రాష్ట్రపతి నిలయంకు చేరుకొని అక్కడ వివిధ రకాల స్టాళ్లను సందర్శించారు. అనంతరం రైతులు శాస్త్రవేత్తల ముఖాముఖిలో పాల్గొన్నారు. కేవీకే శాస్త్రవేత్త భాస్కరరావు పూలు, విలువ ఆధారిత పదార్థాల తయారీ, ఎండు పూలతో వివిధ రకాల ఉత్పత్తులను వాణిజ్యపరంగా రైతులు ఆదాయం పొందుటకు తయారీ విధానంను వివరించారు. కార్యక్రమంలో కేవీకే విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ, డాక్టర్ ఏ శ్రీనివాస్, వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పోరాటయోధుడు బర్దన్ ఆశయ సాధనకు కృషి

బర్దన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోల్‌సిటీ, జనవరి 2: పోరాట యోధుడు బర్దన్ ఆశయ సాధనలో ముందుకు సాగాలని సీపీఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ పిలుపునిచ్చారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో భాస్కరరావు భవన్‌లో బర్దన్ 9వ వర్ధంతి నిర్వహించారు. బర్దన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బర్దన్ తన 15వ యేటనే కమ్యూనిస్టు భావాలను కలిగి నాగపూర్ వెళ్లారనీ తెలిపారు. కార్మిక నేతగా పలు ఉద్యమాలు చేపట్టి 20సార్లు అరెస్టయ్యాడని గుర్తు చేసుకున్నారు. నాలుగేళ్లు జైలు జీవితం గడిపి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి నాగపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందాడని అన్నారు. నాలుగు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారని చెప్పారు. ఆ పదవి నుంచి వైదొలిగిన తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారని అన్నారు. నిరాడంబర జీవితాన్ని గడిపిన బర్దన్ ఆశయ సాధనలో ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మడ్డి ఎల్లా గౌడ్, తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, కనకయ్య, మార్కపురి సూర్య, రమేష్‌కుమార్, గౌస్, సిరిసిల్ల మల్లేశ్, జైపాల్ రెడ్డి, కల్వల జగన్, నాగేశ్వరరావు, చంద్రయ్య, నారాయణ, రేణుక, భాగ్య, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తిని కలిసిన ఏసీపీ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావును గురువారం గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ టూటౌన్, రామగుండం సీఐలు ప్రసాద్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ ఉదయ్‌కిరణ్ ఉన్నారు.